నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

గురువారం 30 నవంబర్ 2023
THURSDAY, NOVEMBER 30, 2023 | JAGTIAL | 3


## ఓటేద్దాం రండి



ఓటు.. మన చేతిలో వజ్రాయుధం. ప్రజాస్వామ్య వ్యవస్థలో బ్రహ్మాస్త్రం. ఒక మంచి నాయకుడిని ఎన్నుకోవడానికి ఇదే శక్తివంతమైన ఆయుధం. అదే మెరుగైన సమాజానికి బాటలు వేస్తుంది. మీ, మీ పిల్లల భవిష్యత్తు నిర్ణయిస్తుంది. ఇప్పుడా అస్త్రం సంధించే సమయం ఆసన్నమైంది. ఓటరు మహాశయులారా ఈ రోజు మీదే. మీకు మేలుచేసిందెవరో ఆలోచించండి. ఆగమాగం కాకుండా విచక్షణతో ఓటు వేయండి.



..2లో

ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నియోజకవర్గాల వారీగా అభ్యర్థులు, ఓటర్ల సంఖ్య

| నియోజకవర్గం | అభ్యర్థులు | ఓటర్ల సంఖ్య |
|---|---|---|
| కరీంనగర్ | 27 | 3,55,054 |
| చొప్పదండి | 14 | 2,32,990 |
| మానకొండూర్ | 10 | 2,21,613 |
| హుజూరాబాద్ | 22 | 2,49,558 |
| హుస్నాబాద్ | 19 | 2,42,177 |
| జగిత్యాల | 15 | 2,31,468 |
| కోరుట్ల | 15 | 2,40,855 |
| ధర్మపురి | 15 | 2,26,880 |
| పెద్దపల్లి | 17 | 2,54,266 |
| రామగుండం | 23 | 2,21,019 |
| మంథని | 21 | 2,36,442 |
| సిరిసిల్ల | 21 | 2,44,426 |
| వేములవాడ | 16 | 2,22,251 |



కోరుట్ల : ఎస్‌ఎఫ్‌ఎస్ స్కూల్ ఆవరణలోని డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఎన్నికల సిబ్బంది సందడి

# నేడే పోలింగ్

## అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం

## ఉదయం 7 నుంచి సాయంత్రం 5దాకా పోలింగ్

- అసెంబ్లీ ఎన్నికలకు సర్వం సిద్ధం
- ఉదయం 7 నుంచి సాయంత్రం 5 దాకా పోలింగ్
- జిల్లాలోని మూడు అసెంబ్లీ స్థానాల బరిలో 45 మంది అభ్యర్థులు
- 6,99,203 మంది ఓటర్ల చేతిలో భవితవ్యం
- జిల్లావ్యాప్తంగా 785 కేంద్రాలు
- విధుల్లో సుమారు 3,782 మంది సిబ్బంది
- ప్రత్యేక పోలీసు బలగాలతో భద్రతా ఏర్పాట్లు
- 3న ఓట్ల లెక్కింపు

అసెంబ్లీ సంగ్రామానికి సర్వం సిద్ధమైంది. నేడు జరిగే ఎన్నికల సమరానికి జిల్లా యంత్రాంగం రెడీ అయింది. జగిత్యాల, కోరుట్ల, ధర్మపురి నియోజక వర్గాల్లో గురువారం ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 దాకా పోలింగ్ జరుగనుండగా, అందుకు అన్ని ఏర్పాట్లూ చేసింది. మొత్తంగా 785 పోలింగ్ కేంద్రాలకు అవసరమైన సిబ్బందిని బుధవారమే పంపింది. మూడు నియోజకవర్గాల పరిధిలో 45 మంది అభ్యర్థులు బరిలోకి దిగగా, 6,99,203 మంది ఓటర్లు వీరి భవితవ్యాన్ని తేల్చనున్నారు. ఎన్నికల నిర్వహణకు 3,782 మంది సిబ్బంది, అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. కాగా, కొత్త ఓటర్ల కోసం జిల్లాలో పలుచోట్ల ప్రత్యేక పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ తర్వాత ఈవీఎంలను స్ట్రాంగ్ రూంలకు తరలించనున్నారు.

- జగిత్యాల, నవంబర్ 29 (నమస్తే తెలంగాణ)



జగిత్యాల: జిల్లా కేంద్రంలోని ఫారెస్టు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా పోలింగ్ కేంద్రం

# తిన్నరేవు తల్వాలె

..మధ్యపేజీలో



• మంచి చేసినోళ్లను మేం మర్చిపోం • నాడు అరిగోస పడ్డం • నేడు సంబురంగా ఉన్నం • కేసీఆర్‌తోనే మా జీవితాలు బాగుపడ్డయ్ • కాంగ్రెస్‌ను నమ్మితే మళ్లీ చీకటి రోజులొస్తయ్ • మాకు అండగా నిలిచిన కేసీఆర్ వెంటే ఉంటం• స్పష్టం చేసిన జిల్లా రైతులు

నాకు ధరూర్‌ల రెండెకరాల పొలం ఉన్నది. ఎనకటి నుంచి వరే పండిస్తున్న. కాంగ్రెస్ పాలనల కష్టం తప్ప సుఖం లేదు. ఏండ్లకొద్ది పాలించింది. కరెంటు లేక ఎవుసం నడవక బతుకు ఆగమైంది. ఏ ఊళ్లె చూసినా ఉపాధి లేక వలసల బతుకే మిగిలింది. జాగలు అమ్ముకుందామన్న ధర లేదు. ఎకరం 30 వేలకు మించి రేటు లేకుండె. చిన్నపాటి అప్పులకే భయపడి చాలా మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నరు. ఎన్నో కుటుంబాలు రోడ్డున పడ్డయి. కొంచమైనా కాంగ్రెస్ ఆదుకోలె. కానీ తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ సారు మమ్ముల ఆదుకున్నడు. నీళ్లు, కరెంట్ ఇచ్చిండు. పంటలు మంచిగ పండుతున్నయి. ఎక్కడ చూసినా పొలాలు పచ్చగ కనవడుతున్నయి. ఎన్కట చానా మందికి వడ్లే పండకపోతుండె. ఇప్పుడు పుట్లకొద్దీ పండుతున్నయి. భూముల ధరలు మస్తు పెరిగినయి. ఎక్కడపోయినా ఎకరం 25లక్షల మీదనే ఉన్నది. మాకెంతో ధైర్యం వచ్చింది. అన్నీ మంచిగ ఉన్న టైంల టైంల మళ్ల కాంగ్రెసోళ్లు అచ్చి అడ్డంపొడుగు మాట్లాడుతున్నరు. మూడు గంటల కరెంట్ సాలంటున్నరు. 10 హెచ్‌పీ మోటర్లు పెట్టుకోమంటున్రు. ధరణి ఎత్తేస్తమంటున్రు. ఇప్పుడే గిట్ల ఆగం పట్టిస్తరా..? కానీ, మేం మాత్రం వాళ్లను నమ్మనే నమ్మం. నమ్మితే మళ్ల చీకటి రోజులు తెస్తరు. రైతుల బతుకులు ఆగం చేస్తరు. అయినా రైతులు మంచి చేసినోళ్లను ఎట్ల మరిచిపోతరు. తిన్న రేవును కచ్చితంగా తలుస్తరు. అండగా నిలిచిన కేసీఆర్ వెంటే నడుస్తరు.

- పెండెం రవి, రైతు, ధరూర్, జగిత్యాల మండలం (జగిత్యాల టౌన్)

## వందశాతం ఓటింగ్ నమోదు కావాలి



కథలాపూర్ : బీఆర్ఎస్ కార్యాలయంలో మాట్లాడుతున్న వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు

- ఉదయం పూట అధికంగా జరిగేలా చూడాలి
- వేములవాడ అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు
- కథలాపూర్‌లో కార్యకర్తలకు అవగాహన

.. 6లో

## ప్రజలే నా బలం.. బలగం



మధురానగర్‌లో మాట్లాడుతున్న చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్

- చివరి శ్వాస వరకు ప్రజా సేవ చేస్తా
- చొప్పదండి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రవిశంకర్

.. 2లో